క్లుప్తంగా

ఎమ్మెల్యేకు ఉద్యోగుల వినతి



ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రణస్థలం: ఏపీ జేఏసీ అమరావతి మూడవ దశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యోగుల వేదనను ప్రజా ప్రతినిధులకు తెలియజేస్తున్నామని మండల ప్రత్యేకాధికారి బి.హెచ్.దుర్గారావు, తహసీల్దార్ సనపల కిరణ్ కుమార్, పంచాయతీరాజ్ డీఈ సూర్యనారాయణ, ఎంపీడీవో ధనుంజయరావులు తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. జేఏసీ నాయకులు జి.కె.శ్రీనివాస్, శాంతారావు పాల్గొన్నారు.

విద్యాకానుకలను సక్రమంగా అందజేయాలి



సీఆర్పీలతో మాట్లాడుతున్న ఎంఈవో రవి

జి.సిగడాం: విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలను సక్రమంగా అందజేయాలని ఎంఈవో అరసాడ రవి అన్నారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సీఆర్పీల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలను సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. వీటిని సంబంధిత పాఠశాలలకు సకాలంలో చేరవేయాలన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు



మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి

జి.సిగడాం: గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. నీటి బోర్లు పాడైనట్టు సమాచారం వస్తే 24 గంటల్లో బాగుచేసి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రతి పంచాయతీలో జనాభా అధారంగా బోర్లు, బోరులు, పైపులైన్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పల్లెలకు జలజీవన్ మిషన్ ద్వారా ప్రజలకు నీటి వనరులు కల్పిస్తున్నామన్నారు. సమావేశంలో సుజలధార ప్రాజెక్టు ఏఈఈలు, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

ఆరోగ్యంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు మౌనిక

లావేరు: ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని లావేరు పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టరు మౌనిక అన్నారు. పెదలింగాలవలస గ్రామస్తులకు ఆరోగ్యంపై బుధవారం అవగాహన కల్పించారు. అనంతరం పలువురికి వైద్య తనిఖీ చేపట్టారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత, ఎంఎల్‌హెచ్‌పీ స్వర్ణలత, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలి



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

జి.సిగడాం: వాహనదారులు తప్పనిసరిగా సంబంధిత పత్రాలను వెంట ఉంచుకోవాలని ఎస్సై సామంతుల రామారావు అన్నారు. హెల్మెట్‌ను విధిగా ధరించాలన్నారు. మండల కేంద్రంలో జాగృతి యువత కోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ వాడకంపై అవగహన కల్పించారు. మద్యం తాగి వాహనాన్ని నడపడం నేరమన్నారు.

వైభవంగా తిరువీధి



ఉత్సవ మూర్తులను ఊరేగిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: సీపన్నాయుడుపేటలోని సీతారామ కల్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సీతారాముల చిత్రపటాలతో బుధవారం తిరువీధి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం



ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

• ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. సంతసీతారాంపురం గ్రామ సచివాలయం పరిధి బలిజిపేట, చినరావుపల్లి, నందిగాం గ్రామాల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. రేషన్ కార్డువారీగా లబ్ధిదారులకు వర్తించిన పథకాల బ్రోచర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. నవరత్నాల అమలుతో అర్హులందరికీ ప్రయోజనం చేకూరిందన్నారు. టీడీపీ ప్రభుత్వ పాలనలో ఒకవర్గానికే సంక్షేమ పథకాలు వర్తించేవని.. ప్రస్తుతం అర్హతే ప్రామాణికంగా అందరికీ సంక్షేమం చేరువ అవుతోందన్నారు. గతంలో జన్మభూమి కమిటీల పెత్తనంతో అర్హులు ఇబ్బంది పడేవారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకొని అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని తీరుస్తున్నారన్నారు. ఎన్ని పార్టీలు పొత్తు పెట్టుకున్నా రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, ఎంపీడీవో కుమార్ పట్నాయక్, నాయకులు సనపల నారాయణరావు, మాడుగుల మురళీధర్‌బాబా, మూగి శ్రీరాములు, నక్క కృష్ణమూర్తి, బెండు రామారావు, స్థానిక సర్పంచ్ దుంప అప్పయ్యమ్మ, స్థానిక నాయకులు దుంప చిన్నారెడ్డి, అలుపన బుజ్జి, గవిరెడ్డి రవికుమార్, దుంప తాతారావు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసమే విజ్ఞాన శిబిరాలు

• జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శంకరరావు



లావేరు: వేసవి విజ్ఞాన శిబిరాన్ని పరిశీలిస్తున్న శంకరరావు



రణస్థలం: విద్యార్థులతో మాట్లాడుతున్న త్రినాథరావు



ఎచ్చెర్ల క్యాంపస్: పుస్తక పఠనంలో విద్యార్థులు



శ్రీకాకుళం అర్బన్: చిన్నారులకు జానపద గేయాలు వివరిస్తున్న ఈశ్వరరావు

లావేరు: విద్యార్థుల కోసమే వేసవి విజ్ఞాన శిబిరాలను గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.శంకరరావు అన్నారు. మురపాకలోని శాఖాగ్రంథాలయాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని పరిశీలించారు. వచ్చిన విద్యార్థులతో ముచ్చటించారు. విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయనతో పాటు గ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు, సహాయకుడు పి.షణ్ముఖరావు ఉన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కొనసాగుతుంది. ఇందులో భాగంగా విద్యార్థులకు బుధవారం పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. నిరంతరం పుస్తకాలు చదవటం వల్ల భాషపై పట్టు వస్తుందని గ్రంథాలయ అధికారిణి ఎం.నీలమ్మ చెప్పారు. విద్యార్థులకు గురువారం చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తామన్నారు.

రణస్థలం: పుస్తక ప్రేమికులు, పాఠకులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రణస్థలం ఎంఈవో ఎ.త్రినాథరావు అన్నారు. మండల కేంద్రంలోని గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఆయన సందర్శించి పిల్లలతో మాట్లాడారు. లోకజ్ఞానం సంపాదించేందుకు పుస్తకాలు, దినపత్రికలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. క్యారమ్స్, పజిల్స్ ఆటల్లో మెలకువలు నేర్పించారు. గ్రంథాలయాధికారిణి పి.వరలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

శ్రీకాకుళం అర్బన్: గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలు చదవడం వలన విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలు బయటకు వస్తాయని ప్రభుత్వ ఉపాధ్యాయుడు పి.ఈశ్వరరావు అన్నారు. శ్రీకాకుళం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చిన్నారులకు కవితలు, జానపద గేయాలు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సాయికృష్ణ, రెడ్డి లలిత, లైబ్రేరియన్ ఎస్.వి.రమణమూర్తి, గణేష్ పాల్గొన్నారు.

పెదపాడులో 'మా నమ్మకం నువ్వే జగన్'



ప్రభుత్వ పథకాల గురించి వృద్ధురాలను అడిగి తెలుసుకుంటున్న రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని పెదపాడు గ్రామంలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అవ్వాతాతలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అతికించారు. వలంటీర్ వ్యవస్థ ఎంతో బాగుందని, ప్రతి పథకం, పింఛన్ ఇంటికే వచ్చి వలంటీర్లు అందజేస్తున్నారని యువనేతతో మహిళలు చెప్పి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా.. అర్హతమే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్నామన్నారు. నాడు నేడు పథకంలో భాగంగా పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. చంద్రబాబు, ఎల్లోమీడియా, దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్‌లు ఏకమైనా.. 2024లో జరగనున్న ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే రాష్ట్ర ప్రజలంతా పట్టం కడతారన్నారు. తమకు శ్రీకాకుళం నియోజకవర్గంలో ప్రజా మద్దతు ఉందన్నారు. ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావును గెలిపించుకుంటామన్నారు. స్థానికులంతా జై ధర్మాన అంటూ నినాదాలు చేశారు.

యువత సన్మార్గంలో నడవాలి



మాట్లాడుతున్న ఎస్సై గణేష్

శ్రీకాకుళం క్రైమ్: యువత సన్మార్గంలో నడవాలని శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్సై బలివాడ గణేష్ అన్నారు. ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాల మేరకు జాగృతి యువత కోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం స్టేషన్‌లో యువతీ యువకులకు పోలీసుల విధివిధానాలు గురించి అవగాహన కల్పించారు. రహదారి భద్రతా నియమాలను వివరించారు. రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్సై సందీప్‌కుమార్ మాట్లాడుతూ.. యువటులు మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్, మద్యానికి బానిస కాకుడదన్నారు. డేఅండ్ నైట్ జంక్షన్‌లో యువతకు అవగాహన కల్పించారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆమదాలవలస: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి.శ్యామ్‌సుందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, (తెలుగు, ఇంగ్లిష్ మీడియం), సీఈసీ, హెచ్ఈసీ జనరల్ గ్రూప్‌లు, ఎంఅండ్ఏఈ, ఏఅండ్‌టీ, ఎల్ఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ (ఎఫ్), ఫిషరీస్, ఒకేషనల్ గ్రూపులు ఉన్నాయన్నారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు జూన్ 14 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

21న మంత్రి ధర్మాన జన్మదిన వేడుకలు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

శ్రీకాకుళం అర్బన్: రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు జన్మదిన వేడుకలను ఈనెల 21వ తేదీన శ్రీకాకుళంలో నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు శిమ్మ వెంకటరావు, అంధవరపు సూరిబాబు, సాధు వైకుంఠరావులు తెలిపారు. శ్రీకాకుళంలోని టౌన్‌హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంత్రి ఇతర జిల్లాల పర్యటనలో ప్రస్తుతం ఉన్నారన్నారు. దీంతో ఆ రోజు సాయంత్రం నాలుగు గంటలకు నేరుగా టౌన్‌హాల్‌లో జరిగే జన్మదిన వేడుకలకు ధర్మాన హాజరవుతారని వెల్లడించారు. అదేరోజు సాయంత్రం చెన్నైకు చెందిన అపూర్వ అన్వయిత ద్వయంతో కర్ణాటక సంగీత గాత్ర కచేరీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కోవిడ్ నిబంధనలు అనుసరించి కార్యక్రమ నిర్వహణ ఉంటుందన్నారు. వేడుకలను ఎంతో నిరాడంబరంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ధర్మాన పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ధర్మాన రాజకీయ, ప్రజా జీవితంలో జిల్లా, రాష్ట్రాభివృద్ధికి పలు వేదికల్లో, అసెంబ్లీలో ఎన్నో కీలక ప్రసంగాలు చేశారని, అందులో 40 ప్రసంగాలను గ్రంథస్థం చేయడం జరిగిందన్నారు. ఈ వేడుకల్లో వాటిని పుస్తక రూపంలో ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. ధర్మాన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు బొకేలు, శాలువాలు తీసుకుని రావద్దని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు చల్లా శ్రీనివాసరావు, కె.ఎల్.ప్రసాద్, మండవిల్లి రవి, కోణార్క్ శ్రీను, నక్క రామరాజు, ఎం.ఎ.రఫీ, ఎం.వి.స్వరూప్ ఉన్నారు.

12 గ్రామాల్లో హద్దురాళ్ల ఏర్పాటు పూర్తి

సారవకోట: మండలంలో జగనన్న భూ హక్కు పథకంలో భాగంగా భూముల రీ సర్వే చేసిన 12 రెవెన్యూ గ్రామాల్లో హద్దురాళ్ల ఏర్పాటు పూర్తి చేసినట్లు తహసీల్దార్ ప్రవల్లికాప్రియ బుధవారం తెలిపారు. వెంకటాబాద్, అక్కివలస, బుడితిపేట, పాప్పంగి, కొమ్ముసరియాపల్లి, సారవకోట, అవలింగి, చీడిపూడి, కూర్మనాథపురం, చరణ్‌దాసుపురం, అంగూరు, దాసుపురం గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ పూర్తయిందన్నారు. రామచంద్రాపురం, అన్నుపురం, కొత్తూరు, కిన్నెరవాడ రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పూర్తయిదని, ఇంకా స్టోన్ ప్లాంటేషన్ ప్రారంభించలేదన్నారు. కుమ్మరిగుంట, శివరాంపురం గ్రామాల్లో ప్రస్తుతం రీ సర్వే జరుగుతుందన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడుకి సత్కారం

శ్రీకాకుళం అర్బన్: ఇచ్ఛాపురం పరిధిలో సెకండరీ గ్రేడ్ టీచరు నుంచి హెడ్ మాస్టరుగా సుమారు 36 సంవత్సరాలు విశిష్ట సేవలందించి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన షావుకారు కృష్ణమూర్తికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణసంఘం అధ్యక్షుడు పోలుమహంతి ఉమామహేశ్వరరావు, సొండికుల సంఘం సంయుక్తంగా ఓ ప్రైవేటు వసతిగృహంలో బుధవారం దుశ్శాలువకప్పి ఘనంగా సత్కరించారు. కృష్ణమూర్తి ఇచ్ఛాపురంలో ఎంతోమందిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దారని, సుమారు 30 మందిని డాక్టర్లుగా, 42 మందిని ఇంజినీర్లుగా, లాయర్లుగా తీర్చిదిద్దారని గుర్తు చేవారు. కార్యక్రమంలో శిష్టకరణసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, సొండికుల సంఘం ప్రతినిధులు షావుకారు నాగేశ్వరరావు, సుధాకర్, రత్నాల నరసింహమూర్తి, శిష్టకరణసంఘం ప్రతినిధులు కోటేశ్వరరావు, ఉమాశంకర్, శ్రీనివాసరావు, డాక్టర్ శ్రీనివాస పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

మహాయజ్ఞంలో మంత్రి ధర్మాన



మహాయజ్ఞంలో మంత్రి ధర్మాన, పక్కనే హరిసూర్యప్రకాష్

అరసవల్లి: రాష్ట్ర దేవదాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం విజయవాడలో నిర్వహిస్తున్న అష్టోత్తర శత కుండాత్మక చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత లక్ష్మీ మహాయజ్ఞంలో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజల సుఖసంతోషాల కోసం ఈ నెల 12వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం బుధవారంతో ముగిసిన సందర్భంగా పలువురు ప్రముఖులతో పాటు ధర్మాన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలనే లక్ష్యంతోనే ఈ మహాయజ్ఞాన్ని ప్రభుత్వమే ప్రాధాన్యతగా చేపట్టిందన్నారు. ఈయన వెంట దేవదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, జిల్లా దేవదాయశాఖాధికారి వి.హరిసూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



రోగులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

శ్రీకాకుళం: ఉచిత వైద్య శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని హౌస్ సర్జన్ డాక్టర్ నితిన్, డాక్టర్ పల్లవి, డాక్టర్ మల్లేశ్వరిలు అన్నారు. బుధవారం రక్తపోటు దినోత్సవం సందర్భంగా జెమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ శాంతాకల్యాణ్ అనురాగ నిలయంలో వృద్ధులకు ఉచిత రక్త పరీక్షల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ డాక్టర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ.. రక్తపోటు వంశపారంపర్యంగాను, ధూమపానం, ఊబకాయం, మద్యపానం, శారీరక శ్రమ లేకపోవటం, మానసిక ఒత్తిడి, మరికొన్ని రకాల వ్యాధుల కారణంగాను రక్తపోటు వస్తుందన్నారు. రక్తపోటు పెరిగితే గుండె జబ్బులు, పక్షవాతం, కిడ్నీ వ్యాధులు, దృష్టిలోపం, మెదడులో రక్త స్రావం వంటి ఇబ్బందులు ఉంటాయన్నారు. కార్యక్రమంలో భాగంగా పలువురు రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పులు



మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పులు వచ్చాయని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. కొయ్యాం గ్రామంలో పల్లెపల్లెకు ఎంపీపీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి పథకం నేరుగా లబ్ధిదారులకు చేరుతోందన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నట్టు వివరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొయ్యాంలో మహిళలకు రూ. 6.90 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ప్రతి ఒక్కరి మనస్సుల్లో సీఎం జగన్ ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు నక్క కృష్ణమూర్తి, బగ్గు రాజారావు, బెండు రామారావు, బొడ్డేపల్లి సుధాకర్, జీరు రామారావు, మజ్జి జగదీష్ పాల్గొన్నారు.

నీటి ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన



ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కిరణ్‌కుమార్

రణస్థలం: పాతర్లపల్లి పంచాయతీ ప్రజల దాహార్తి తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ చెప్పారు. ఇందులో భాగంగా ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామంలో న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి సహకారంతో రూ. 32 లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన నీటిట్యాంక్ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా తాగునీటి సదుపాయం కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఎన్‌పీసీఐఎల్ అధికారి పి.బంగారయ్యశెట్టి, డిప్యూటీ ఏసీఈ బి.రవికుమార్, ఆర్‌డబ్ల్యూస్ డీఈ పి.పి.సూర్యనారాయణ, జేఈ రామారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గొర్లె లక్ష్మణరావు, పాతర్లపల్లి సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ, నాయకులు మహంతయ్య, లోలుగు క్రిష్ణ, గొర్లె సీతారాం, వాళ్లె అప్పన్న, పితూరి సత్యం, కన్న, లంక హరీష్, సంతు ఉన్నారు.

వైఎస్సార్ యంత్రసేవా కేంద్రం ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

జి.సిగడాం: రాష్ట్రంలో రైతు ప్రభుత్వం నడుస్తోందని మండల వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి అన్నారు. ఆనందపురం గ్రామంలో వైఎస్సార్ యంత్రసేవా కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాల్లో రైతుల సంక్షేమం ఒకటన్నారు. ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయశాఖ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు చిత్తిరి మోహన్, పొందూరు సెంట్రల్ బ్యాంకు మేనేజర్ కిశోర్, మండల వ్యవసాయశాఖ అధికారిణి యర్రా శారద, అగ్రికల్చర్ అసిస్టెంట్లు ముంతా హేమంత్‌కుమార్, అలుగోలు లక్ష్మీనారాయణ, కుమరాపు సుగుణాకరావు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

• ఎస్పీ జీఆర్ రాధిక



మాట్లాడుతున్న ఎస్పీ రాధిక

శ్రీకాకుళం క్రైమ్: మహిళా పోలీసులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఎస్పీ జి.ఆర్.రాధిక అన్నారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా పోలీసులకు మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె వ్యాధుల నిర్ధారణతో పాటు సాధారణ వైద్య పరీక్షలు జరిపేందుకు శిబిరాన్ని నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ.. మహిళా పోలీసులకు సుగర్, బీపీ, గుండె వ్యాధుల పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారన్నారు. అత్యవసర వైద్య సహాయం అవసరమైన వారికి మెడికవర్ ఆస్పత్రిలో ఉచిత కన్సల్టేషన్, వైద్య ఖర్చుల్లో 50 శాతం రాయితీ అందిస్తారన్నారు. వైద్య పరీక్షలు విధివిధానాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వరరావు, వైద్యులు ప్రకాష్, అమూల్య, అనిరుధ్, ఆర్‌ఎ ఉమామహేష్ పాల్గొన్నారు.